శాంతి స్థాపన కృషిలో భారతదేశ కీలకపాత్ర

బ్రహ్మాండమైన ప్రజా సమీకరణ ఆవశ్యకత

అఖిల భారత శాంతి సమితి తీర్మానాలు

ప్రియ మిత్రులారా!

అఖిలభారత శాంతి సమితి మీ కొక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది ఏమంటే, భవిష్యత్పుత్రి నిర్మాతలైన మన ప్రజలకు సందేశ మివ్వాలంటే, వివిధ ప్రజా సంస్థల నాయకులైన మీ ద్వారానే అది సాధ్యమౌతుంది

ప్రపంచంలోని ప్రతి దేశంలోనూ, రైతు, కార్మిక, యువజన, విద్యార్థి మహిళా, సంస్కృతీ, సంఘాలు, వ్యాపార మతసంస్థలూ శాంతిపోరాటంలో ప్రధానపాత్ర వహిస్తున్నాయి శాంతి వుద్యమానికి ఈ సంస్థలే జీవాధారాలు లక్షలూ కోటి ప్రజలకు శాంతి సందేశాన్ని అందజేసి, సమధిక వుత్సాహంతో ప్రజానీకాన్ని ముందుకు తీసుకువెళ్ళుతున్నవి శాంతి సంరక్షణకై తీవ్ర కార్యాచరణకు ప్రజలను సమీకరిస్తున్నవి

ఇది సహజం శాంతి వుద్యమం, ఏదో ఒక తరగతికి చెందిన వుద్యమం కాదు అన్ని తరగతుల ప్రజా సామాన్యానికి సంబంధించిన స్వవ్యాపిత వుద్యమం

యుద్ధఘటితంగా - కరువులు

యుద్ధమంటే మీమీటో భారత ప్రజలకు తెలుసు గనుక యుద్ధఘటితంగా ఏర్పడ్డ ఆర్థికధరలు, కరువు కాటకాలు, 3కోటి లక్షల బెంగాలు ప్రజల ప్రాణాలను బలిగొన్నది

యుద్ధానంతరం సుస్థిర శాంతి ఏర్పడుతుందని భారతీయులు ఆశించారు

సుస్థిర శాంతి కనుమరుగు పోవు మేఘాలలోలేదు ప్రపంచ ఆర్థికవిధానం శాంతి కాలానుగుణ్యంగా మారుతుందని ప్రజలు ఆశించారు కాని యుద్ధకాల ఆర్థికవిధానమే కొనసాగుతున్నది

కొరియా యుద్ధఘటితంగా మన దేశంలో ధరలు పెరిగాయి ప్రజల తలుగోలు ఈ కి మరింతగాతగ్గిపోయి దిగువకు విడుదలకాక పరిశ్రమలలో మా మాంద్యం ఎర్పడుతున్నది మధ్యరకపు పరిశ్రమదారులు ఫాక్టరీలను మూసివేస్తున్నారు నిరుద్యోగులసంఖ్య హెచ్చుతున్నది

రాయలసీమ, కేరళ, బెంగాలు బీహారు రాష్ట్రాలలో క్షామపరిస్థితులేర్పడ్డాయి ఎడేశాలనుండి దిగుమతిగాన ధాన్యంధరలు హెచ్చి ప్రజలపై మరింత భారాన్ని మోపాయి

భారతీప్రజలు శాంతికొరకు తహతహలాడుతున్నారు యుద్ధ ప్రయత్నాలను సామ్రాజ్యవాదులు ఎక్కువ చేసినకొలదీ స్వేచ్ఛా స్వాతంత్రాలకొరకు ప్రజలు జరిపే పోరాటాలకు నష్టం వాటిల్లుతున్నది ప్రజాసంస్థలన్నీ నశించే ప్రమాదమేర్పడుతున్నది

కనుకనే వివిధ ప్రజాసంస్థలు శాంతి పోరాటంలో అగ్రశ్రేణిలో వున్నాయి యుద్ధాన్ని రాకుండా ఆపగలశక్తి ప్రజలకుంది ప్రజాసహాయం లేని దేసామ్రాజ్యవాదులుసైతం యుద్ధాన్ని కొనసాగించలేరు కనుక ప్రజలు ఏకోన్ముఖులైన నాడు శాంతిని స్థాపించవచ్చు యుద్ధాన్ని ఆపవచ్చు

భారతదేశంలోని ప్రజాసంస్థలు ఈ మహత్కార్యనిర్వహణలో యితర దేశాలంటె వెనుకబడవని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము

అగ్రరాజ్య పంచకం మధ్య సంధి

అగ్రరాజ్య పంచకం మధ్య ఒడంబడిక జరగాలన్న నినాదం శాంతి ఉద్యమానికి కీలకం

ఇట్టి ఒడంబడిక జరిగినట్లయితె యుద్ధాన్ని తెచ్చిపెట్టే సమస్యలన్నీ శాంతియుతంగా పరిష్కారమౌతాయి జపాను పునరాయుధధారణ, కొరియా యుద్ధం మొదలైనవి నివారింపబడతాయి

ప్రపంచంలో వివిధ దేశాల మధ్య వ్యాపారం నిరాఘాటంగా సాగుతుంది తత్ఫలితంగా భారతదేశంలాంటి వెనుకబడిన దేశాలకు ఆహారధాన్యాలు, ఇతర నిత్యావసరాలు సులభంగా లభిస్తాయి భారతీయుల జీవన ప్రమాణం పెరుగుతుంది

కొరియా, వియత్నాం మలయాలలో జరుగుతున్న దారుణ యుద్ధాలు ఆగిపోతాయి ప్రతి దేశానికి స్వతంత్ర విధానాన్ని అవలంబించే హక్కు ఆచరణలో గుర్తించబడుతుంది

వివిధ దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు పెలకొల్పబడి ప్రజల సంస్కృతీస్థాయి అభివృద్ధి చెందుతుంది

ఇట్టి లోక కల్యాణదాయకమైన మహోద్యమం కృషికి మీ సంస్థ వివిధ శాఖలు, సభ్యులు, యావన్మంది సహాయపడాలి

భారతీయ ప్రజలందరూ శాంతి కాముకులన్న సత్యాన్ని ప్రపంచానికి చాటాలి అలా జరిగితే యుద్ధోన్మాదులు ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసివస్తుంది

భారతదేశంయొక్క కీలకస్థానం

ప్రస్తుతం ప్రపంచ వ్యవహారాలలో భారతదేశానికొక కీలకస్థానం వుంది భారత ప్రభుత్వం ప్రపంచ శాంతి స్థాపనకై చొరవతో కృషిచేయాలని లక్షలాది భారతీయులు ఆశిస్తున్నారు అగ్రరాజ్య పంచకాన్ని ఒకచోటజేర్చి సంధికి ప్రయత్నించుటలో భారత ప్రభుత్వం ప్రత్యేక కృషి చేయాలని శాంతి సమితి విజ్ఞప్తి చేస్తున్నది

శాంతికాముకులందరూ ఈ చర్యను హర్షిస్తారు

ప్రజా నాయకులైన మీరందరూ ప్రజా సంస్థల ద్వారా బ్రహ్మాండమైన వుద్యమాన్ని నిర్మించినపుడే ప్రభుత్వం కదలుతుంది తాటస్థ్యవైఖరి చాలదు, శాంతికొరకు చొరవతో కృషిచేయాలి అని ప్రభుత్వంపై వత్తిడి తేవటం సాధ్యమౌతుంది

ఏ కొద్దిమంది యుద్ధోన్మాదుల మనోభీష్టాలనుపరించి గాక, అశేష ప్రజల అభిప్రాయాల ననుసరించే విధానమే కొనసాగుతున్నది

కొరియా యుద్ధఘటితంగా మన దేశంలో ధరలు పెరిగాయి ప్రజల తలుగోలు ఈ కి మరింతగాతగ్గిపోయి దిగువకు విడుదలకాక పరిశ్రమలలో మా మాంద్యం ఎర్పడుతున్నది మధ్యరకపు పరిశ్రమదారులు ఫాక్టరీలను మూసివేస్తున్నారు నిరుద్యోగులసంఖ్య హెచ్చుతున్నది

రాయలసీమ, కేరళ, బెంగాలు బీహారు రాష్ట్రాలలో క్షామపరిస్థితులేర్పడ్డాయి ఎడేశాలనుండి దిగుమతిగాన ధాన్యంధరలు హెచ్చి ప్రజలపై మరింత భారాన్ని మోపాయి

భారతీప్రజలు శాంతికొరకు తహతహలాడుతున్నారు యుద్ధ ప్రయత్నాలను సామ్రాజ్యవాదులు ఎక్కువ చేసినకొలదీ స్వేచ్ఛా స్వాతంత్రాలకొరకు ప్రజలు జరిపే పోరాటాలకు నష్టం వాటిల్లుతున్నది ప్రజాసంస్థలన్నీ నశించే ప్రమాదమేర్పడుతున్నది

కనుకనే వివిధ ప్రజాసంస్థలు శాంతి పోరాటంలో అగ్రశ్రేణిలో వున్నాయి యుద్ధాన్ని రాకుండా ఆపగలశక్తి ప్రజలకుంది ప్రజాసహాయం లేని దే సామ్రాజ్యవాదులుసైతం యుద్ధాన్ని కొనసాగించలేరు కనుక ప్రజలు ఏకోన్ముఖులైన నాడు శాంతిని స్థాపించవచ్చు యుద్ధాన్ని ఆపవచ్చు

భారతదేశంలోని ప్రజాసంస్థలు ఈ మహత్కార్యనిర్వహణలో యితర దేశాలంటె వెనుకబడవని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము

అగ్రరాజ్య పంచకం మధ్య సంధి

అగ్రరాజ్య పంచకం మధ్య ఒడంబడిక జరగాలన్న నినాదం శాంతి ఉద్యమానికి కీలకం

ఇట్టి ఒడంబడిక జరిగినట్లయితె యుద్ధాన్ని తెచ్చిపెట్టే సమస్యలన్నీ శాంతియుతంగా పరిష్కారమౌతాయి జపాను పునరాయుధధారణ, కొరియా యుద్ధం మొదలైనవి నివారింపబడతాయి

ప్రపంచంలో వివిధ దేశాల మధ్య వ్యాపారం నిరాఘాటంగా సాగుతుంది తత్ఫలితంగా భారతదేశంలాంటి వెనుకబడిన దేశాలకు ఆహారధాన్యాలు, ఇతర నిత్యావసరాలు సులభంగా లభిస్తాయి భారతీయుల జీవన ప్రమాణం పెరుగుతుంది

కొరియా, వియత్నాం మలయాలలో జరుగుతున్న దారుణ యుద్ధాలు ఆగిపోతాయి ప్రతి దేశానికి స్వతంత్ర విధానాన్ని అవలంబించే హక్కు ఆచరణలో గుర్తించబడుతుంది

ప్రపంచ భవిష్యత్తు నిర్ణయించబడుతుంది

రెండవ తీర్మానం

అంతర్జాతీయ ప్రతిష్టంభన కరువు

భారతదేశం, దిగుమతి అయ్యే ధాన్యంపై ఆధారపడవలసి వస్తున్నది దిగుమతి ధాన్యం రవాణా ఆగిపోయిన ఫలితంగా, రెండవ ప్రపంచ యుద్ధకాలంలో 35 లక్షల ప్రజలు మరణించారు 1952 వ సంవత్సరంలో, 5 లక్షల టన్నులకుపైగా తృణధాన్యాలను దిగుమతి చేసుకోవలసి వస్తున్నది

సరసమైన ధరలకు విదేశాలనుండి భారత దేశానికి ధాన్యాలు రావాలి

అందుకుగాను నౌకా రవాణా సౌకర్యాలు కావాలి ఈ రంగంలో ఏది లభించకపోయినా, 1948 కంటె పెద్ద ఎత్తున భారతదేశానికి క్షామమతప్పదు మరొక ప్రపంచయుద్ధం వచ్చిదంటే, భారత దేశానికి మరొక భయంకర తథ్యం

నేడు భారతదేశమంతటా కరువు తాండవిస్తున్నది రాయలసీమ, కోలారుజిల్లా, మధ్య భారత్‌లోని మాల్వా, బెంగాల్‌లోని సుందరవనాలు, ఉత్తర ప్రదేశ్‌లో తూర్పు భాగంలో 11 జిల్లాలు, సౌరాష్ట్ర, గుజరాత్, పెప్సూ రాష్ట్రాలలో కొన్ని ప్రదేశాలు, పంజాబ్ రాష్ట్రంలోని హిస్సార్ జిల్లా - ఇవన్నీ నేడు కరువు ప్రాంతాలే అఖిలభారత శాంతి సమితి క్షామపరిస్థితిని గురించి దీర్ఘంగా చర్చించింది

దిగుమతిధాన్యం, అధికధరలు

ఈ ప్రాంతాలలోని ప్రజలు దిగుమతి ధాన్యాలను అధిక ధరలిచ్చి కొనలేకపోతున్నారు విస్తారంగా కరువు నివారణ కార్యక్రమాలు కొనసాగించి, చౌకగా ధాన్యాలను సరఫరాచేస్తేనే ఈ ప్రాంతాలలో కరువు తీవ్రతకొంతైనా తగ్గుతుంది

అమెరికా, ఆస్ట్రేలియ, అర్జెంటైనా కెనడా దేశాలు, పడవల రవాణాకు అధిక ఛార్జీలను వసూలు చేయటంవల్లనే, ధాన్యాల ధరలు పెరిగాయి దిగుమతి ఐన ధాన్యాల ధరలను, దేశంలో సేకరించబడిన ధాన్యాల ధరలతో సహసంగా వుంచాలని, కేంద్రప్రభుత్వం కొంత సబ్సిడీ ఇస్తూ వచ్చింది

మణుగు గోధుమలకు, 4-15-0, బియ్యానికి 5-3-0, జొన్నలకు 8-13-0 సబ్సిడీ ఇవ్వవలసివచ్చింది ఈవిధంగా 200 కోట్ల రూపాయలు భారతప్రజలు అదనంగా భరించవలసి వచ్చింది యుద్ధవాతావరణం లేనట్లయితే, ఈ 200 కోట్ల అదనపు ఖర్చు తగ్గేది

దీనికితోడు అగ్నేయాసియాలో వివిధ సామ్రాజ్యవాద దేశాలమధ్య తగాదాలవల్ల కూడా ధరలు పెరిగాయి

భారతదేశం విదేశాల దిగుమతులపై ఆధారపడరాదు సాధ్యమైనంత త్వరలో స్వయం సంపూర్ణత సాధించాలి అవసరమైనట్లయితే, అన్నిదేశాల నుండి విచక్షణలేకుండా దిగుమతులు చేసుకోవాలి వీలైనంత చౌకధరలకు ధాన్యాన్ని కొనాలి

ఇందువల్ల మనకు రెండు లాభాలున్నాయి చౌకగా ధాన్యాలు లభిస్తాయి విదేశరాజ్యాల పరోక్ష రాజకీయ వత్తిడికి భారతదేశం గురికావలసిన అవసరంలేదు

కొరియాలో సత్వరశాంతి, అగ్నేయాసియాలో కిలహాల పరిష్కారం, సాయుధబలాల తగ్గింపు - వీటన్నిటితో పాటు అగ్రరాజ్య పంచకం మధ్య ఒడంబడిక, ప్రపంచశాంతికి అత్యవసరమని, భారత ప్రజలు, కరువుకు వ్యతిరేకంగా జరిపే పోరాటానికి, ఎంతో సహాయపడుతుందని అఖిలభారత శాంతిసమితి దృఢంగా విశ్వసిస్తున్నది

ఐక్య ప్రజా ప్రతిఘటనద్వారా శాంతి స్థాపన

జర్మనీ, జపాను సమస్యలపై ప్రపంచ శాంతి సమితి తీర్మానాలు

ప్రపంచశాంతిసమితి, అవసర సమావేశం బెర్లిన్‌లో జూలై మొదటివారంలో ఒకరింది అందులో అంగీకరించబడిన ఈక్రిందితీర్మానాలను ప్రచురిస్తున్నాము

అగ్రరాజ్య చతుష్టయానికి, ప్రపంచప్రజలకు విజ్ఞప్తి

హిట్లరు పరిపాలన అంతమై 7 సంవత్సరాలు ముగిసింది కాని జర్మనీతో శాంతిసంధి ఇప్పటికీ ఆమోదింపబడలేదు

లక్షలాది ప్రపంచప్రజల మనోభావాలను వ్యక్తంచేస్తున్న ప్రపంచ శాంతి సమితి, అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన, రష్యా - ప్రభుత్వాలకు ఈ క్రింది విజ్ఞప్తి చేస్తున్నది జర్మనీ సమస్యను శాంతియుతంగా పరిష్కరించవలసిన ప్రత్యేక బాధ్యతను పోట్స్‌డాం ఒడంబడిక, ఈ నాలుగు రాజ్యాలమీద వుంచింది

ఈ చారిత్రక బాధ్యతను, సంపూర్ణంగా, సమిష్టిగా, నెరవేర్చవలసిన సమయ మాసన్నమైనదని, నాలుగు అగ్రరాజ్యాలకు ప్రపంచశాంతిసమితి విజ్ఞప్తిచేస్తున్నది

బాన్ పారిస్‌నగరాలలో మే 26 27 తేదీలలో జరిగిన ప్రత్యేకఒడంబడికలు, పైనవివరించిన లక్ష్యానికి పూర్తిగా విరుద్ధం జర్మనీలో ఫాసిజం, మిలిటరిజంలకు, పై ప్రత్యేక సంధులు అంకురార్పణ చేసాయి జర్మనీ అనైక్యతను శాశ్వతంచేసి, నిరాయుధీకరణకు తీవ్ర ప్రతిబంధకాలను కలిగిస్తున్నవి

పరస్పర సంభాషణలద్వారా సమస్యలు పరిష్కారం చేసుకోవాలన్న సృజనిశ్చయం లోపించినదానాడు, యుద్ధ ప్రమాదం తప్పక హెచ్చితీయతుంది

జర్మను సమస్య శాంతియుతంగా పరిష్కరించేందుకు వెంటనే నాలుగు అగ్రరాజ్యాల సమావేశాన్ని అంత్యవిధులు తీసుకొనవలెనని ప్రపంచశాంతి సమితి దృఢంగా భావిస్తున్నది

ఐక్య ప్రజాతంత్ర జర్మనీ

స్వేచ్ఛా ఎన్నికలద్వారా జర్మను ప్రజలు తమకిష్టమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకోవాలి దేశాన్ని ఐక్యం చేసుకోవాలి ఈ ప్రభుత్వం, ఏ దేశాలపైన హిట్లరు ప్రభుత్వం యుద్ధము చేసిందో ఆ దేశాలన్నిటితోను సంధి చేసుకోవాలి జర్మను సమస్యా పరిష్కారానికిదే సరియైనమార్గం

ఐక్య, స్వతంత్ర, ప్రజాతంత్రశాంతి కాముకమైన జర్మనీ ఆవిర్భవించాలి అట్టి ప్రభుత్వాన్ని అన్ని రాజ్యాలు గుర్తించాలి

ఈమా తన జర్మనీ ప్రభుత్వము ఎట్టి పైనికకూటమిలోనూ చేరరాదు విదేశ సైన్యాల ఉపసంహరణకు అవసరమైన పరిస్థితులను కల్పించాలి ఏమగరులపై సైనిక విరమణ జరగాలనో స్పష్టంచేయాలి అంతేకాదు, యూరపు ప్రజలందరూ పరస్పర సహకార ప్రాతిపదికపై, తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకోటానికి అనువైన పరిస్థితు లేర్పడాలి

ఇట్టి శాంతిసంధి జర్మనీతో జరగాలి నాలుగు అగ్రరాజ్యాలకు మాత్రమే గాక, ప్రపంచ ప్రజలందరికీ శాంతి సమితి విజ్ఞప్తి చేస్తున్నది సిద్ధాంతవిభేదాలు, మతాభిప్రాయాలు, అవతలఉంచి, దేశసరిహద్దులను అధిగమించి, ప్రపంచప్రజలందరూ ఏకకంఠంతో, బాన్, పారిస్ ఒడంబడికలకు వ్యతిరేకంగా ఆందోళనచేయాలి

తమ ప్రభుత్వాల యుద్ధోన్మాద చర్యలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుతున్న పశ్చిమ జర్మన్ ప్రజానీకాన్ని, ఇతర యూరపుదేశాల స్త్రీ పురుషులను ఈసమితి అభినందిస్తున్నది

ప్రపంచ ప్రజా ఐక్యత

యుద్ధోన్మాదుల కుతంత్రాల నాపగల, శక్తి సంపన్నమైన ప్రజాకార్యాచరణ జరగాలంటే, ప్రపంచ ప్రజల ఐక్యత అత్యవసరమని శాంతి సమితి మరొకసారి హెచ్చరిస్తున్నది

జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీ, స్కాండినేవియా దేశాలకు వాటిని ఆనుకుని వున్న దేశాలలోను, పని చేస్తున్న కార్మిక, సంఘాలకు రాజకీయ పార్టీలకు, మతసంస్థలకూ, ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నాము ఈ దేశాలలోని, యువజనులందరినీ మరిమరీ కోరికస్తున్నాము యుద్ధము ప్రారంభమైగట్లయితే, ఎక్కువగా నష్టపడేది యువజనులు యుద్ధం అనివార్యం కాదు పరిస్థితి తీవ్రతను గమనించి, వివిధ తరహాల ప్రజా కార్యాచరణ పద్ధతులపై ఒక అంగీకారానికి రావాలి

తమ శక్తులన్నిటినీ సమీకరించి పత్రికలలో, బాన్, పారిస్ ఒడంబడికల ధ్రువీకరణను ప్రజలు ఆపగలరు అగ్రరాజ్య సమావేశం జరిగేటట్లు చేయగలరు ప్రపంచ ప్రజల శ్రేయస్సుకు, జర్మను ప్రజల శ్రేయస్సుకు అనుగుణ్యమైన విధంగా, జర్మనీ సమస్యను పరిష్కారం చేయవచ్చునని, ప్రపంచ శాంతి సమితి దృఢంగా విశ్వసిస్తున్నది

జపాను శాంతి సంధి

అమెరికా బలవంతంగా శాన్‌ఫ్రాంసిస్కో శాంతి ఒడంబడికను, జపాను అమెరికా రక్షణ సంధిని జపాను ప్రజలపై రుద్దింది ఇది ఒరిగి రెండు నెలలైనా పూర్తికాలేదు (ఏప్రిల్ 28 1952) ఈ శాంతి సంధి నిజస్వరూపం గ్రహించిన జపాను ప్రజలు తమ తీవ్ర అసమ్మతిని కార్యాచరణ రూపంలో అప్పుడే ప్రకటించ సాగారు

ఈ ఒడంబడికలు జపాను ప్రజలకు, ఆసియా ప్రజలకు మాత్రమే కాక ప్రపంచ ప్రజల ప్రయోజనాలకే పూర్తిగా విరుద్ధం కనుక జపాను ప్రజల ధర్మసమ్మతమైన ఈ పోరాటం పట్ల ప్రపంచ ప్రజలు తమ సానుభూతిని వ్యక్తీకరించారు

అమెరికా రుద్ర

అమెరికా ఇట్టి కుట్రకు తలపడుతున్నదని బియన్నా నగరంలో గడచిన సంవత్సరం 1951 లో ఒకరిగిన ప్రపంచ శాంతి సమితి కార్యవర్గం తీర్మానించింది తరువాత ఘటనలు అదే విషయాన్ని రుజువు చేసాయి జపాను పునరాయుధీకరణ, అమెరికా ఆక్రమణ సైన్యాలు సుస్థిర స్థావరాలు ఏర్పరచు కోవటం, కీలు బొమ్మ చియాంగ్‌తో జపాను శాంతిసంధి ఇవన్నీ - పై అభిప్రాయాన్ని బలపరుస్తున్నాయి అంతేకాదు ఆగ్నేయాసియాలో దురాక్రమణ శక్తుల కన్నిటికీ అమెరికా మద్దతు ఇస్తున్నది

ఈ పరిస్థితులన్నిటినీ సమీక్షించిన మీదట ప్రపంచ శాంతి సమితి ఈ క్రింది విధంగా అభిప్రాయపడుతున్నది

శాన్‌ఫ్రాంసిస్కో ఒడంబడిక అంతర్జాతీయ ఒప్పందాలకు విరుద్ధం కనుక అది చెల్లనేరదు ఈ సంధిని రద్దుచేసి, నిజమైన మరొక శాంతి సంధిని చేసుకోవాలి

ఆ సంధిలో ఈ క్రింది విషయాలుండాలి

1 జపానునుండి విదేశీ సైన్యాలు నిష్క్రమించాలి విదేశీ మిలిటరీ స్థావరాలేవీ జపానులో వుండరాదు

2 జపాను ప్రజలు ప్రజాతంత్ర శాంతియుత రాజ్యాంగంవైపు పురోగమించుటకుగల ప్రాథమిక హక్కును గుర్తించాలి

3 యుద్ధోన్మాదశక్తులకు వ్యతిరేకంగా పోరాడుతున్న జపాను ప్రజలను శాంతి సమితి అభినందిస్తున్నది ఆసియాప్రజలు ప్రపంచప్రజలు జపానుప్రజలకు పూర్తి సహకారం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నది

1952, వసంతకాలంలో, పెకింగులో జరుగబోవు, ఆసియా శాంతి మహాసభకు ఒకప్రదం చేయవలసిందిగా ఆసియా ప్రజలందరికీ ప్రపంచ శాంతి సమితి విజ్ఞప్తిచేస్తోంది ఒపాను సమస్యకు, ఇతర ఆసియాదేశాల సమస్యలకు, సరియైన పరిష్కార మార్గాలను పెకింగు శాంతి మహాసభ సూచించగలదని, ప్రపంచ శాంతిసమితి విశ్వసిస్తున్నది

కొరియా

రెండు సంవత్సరాలకు పైగా కొరియాలో దారుణ యుద్ధం కొనసాగుతున్నది బైదీలను కాల్చి చంపటం పౌరులను మూకుమ్మడిగా హత్యచేయటం, క్రిమి బాంబులను, విషవాయువును ప్రయోగించటం - ఈ అమానుషత్వాలన్నీ జరిగాయి

ఆ ఆదరాలన్నిటినీ పరిశీలించిన మీదట, క్రిమి ప్రయోగం జరిగినమాట వాస్తవమని ప్రపంచ శాంతి సమితి దృఢంగా విశ్వసిస్తున్నది అమెరికాను సాయుధబలాలు వైనాపెకియ్యానికి కాలదుపుతున్నారు యుద్ధ విస్తరణకు ప్రయత్నిస్తున్నారు

వైనాగరాలపై బాంబులు వేశారు క్రిమిప్రయోగం చేశారు ఆటంబాంబు ప్రయోగిస్తామని బెదిరించారు ఇవన్నీ చాలక మంచూరియా సరిహద్దులోని యాలూ విద్యుత్కేంద్రాలపై దాడులు జరిపారు శాంతి సంభాషణలను భగ్నంచేసి యుద్ధాన్ని విస్తరింప చేయటానికే ఇవన్నీ తోడ్పడతాయి

కొరియాలో అమెరికన్ సైన్యాలు జరిపిన దుర్మార్గాలకు బాధ్యత ఒక అమెరికాప్రభుత్వం మాత్రమేకాదు అమెరికా వాయకత్వంక్రింద పనిచేయటానికి ఇష్టపడిన ఇతర మిత్రరాజ్యాలన్నిటివైనా ఈబాధ్యతవుంది

విశ్వరాజ్యసమితి ప్రణాళికలో చెప్పబడిన ఆశయాలకు ఈ రాజ్యాలు కొరియాలో చేస్తున్న చర్యలకు ఎట్టిసంబంధమూ లేదు

కొరియా సమస్యా పరిష్కారానికి ప్రపంచ శాంతిసమితి ఈ క్రింది సూచనలను చేస్తున్నది

1 వైరికి చర్యలను వెంటనే ఆపుచేయాలి అంతర్జాతీయ న్యాయసూత్రాలకనుగుణ్యంగా శాంతి సంధి జరగాలి బైదీల మార్పిడి సమస్యపై అమెరికన్లు ప్రస్తుత మొలంబిస్తున్న అనుచితవైఖరిని విడనాడాలి అది ఒక్కటే ప్రతిష్టంభనకు కారణం

2 1926, జూన్ 17న అంగీకరించబడిన జినీవా ఒప్పందానికి అన్ని రాజ్యాలు కట్టుబడివుండాలి క్రిమి యుద్ధాన్ని నిషేధించే ఈ ఒడంబడికను రాజ్యాలన్నీ పాటించాలి

ఈ మరుక్షణం అంగీకరిస్తే కొరియాలో శాశ్వతసంధి సులభసాధ్యమౌతుంది కొరియాప్రజల జాతీయవాదాలను గౌరవించాలి విదేశీసైన్యాలు కొరియానుండి నిష్క్రమించాలి కొరియాయుద్ధం, ఆసియాలోగల దారుణ పరిస్థితులు ప్రపంచప్రజలందరికీ తీవ్రమైన హెచ్చరిక

తెల్లోడు పోయాడు పెద్దబాబు పెద్ద రాజ్యం తీసికొన్నాడు ఆయనకు లోబడి చినబాబు, పేరిగాడు తమ రాజ్యాలు ఏలుకొంటున్నారు పెద్ద బాబుకు సైన్యం వుంది వీళ్ళకు పోలీసు బలగాలున్నాయి

సరే స్వరాజ్యం వచ్చింది పట్టాభిషేకం చెయ్యాలి అన్నారు పెద్ద పండుగ చెయ్యాలి అని రాజ్యంలో దండోరా వేయించారు అంతా కొత్త చొక్కాలు తొడుక్కొని ఎర్రజండావాళ్ళు, తెల్లజండావాళ్ళు ఎన్నికల్లోకి దిగారు

ఎన్నికల కోలాహలం ముమ్మరంగా సాగుతోంది పేరిగాడిపార్టీ ప్రచారం జోరుగావుంది పేరిగాడు సత్యాగ్రహం చేశాడని, ఒకసెల విడిపెట్టాడు పడి "ఎ" క్లాసులో జైలుజీవితం కడపాడని, అష్టకష్టాలు పడ్డాడని, చివరకు స్వరాజ్యం తెచ్చాడని పేరిగాడి పార్టీవాళ్లు జోరుగా ఉపన్యాసాలమీద ఉపన్యాసాలు దంచేసున్నారు కాని మీటింగులకు జనం ఆస్తి రావటంలేదు అక్కడక్కడా పోలీసుసాయంతో కూడా మీటింగులు పెట్టుకోవలసి వచ్చింది

పేరిగాడి పార్టీవాళ్ళు చాలామందికి చాలా ఆశలు చూపించారు అరచేతిలో స్వర్గం చూపిస్తామన్నారు తక్కిన పార్టీలవాళ్ళు వాళ్ళ ప్రచారం వాళ్లు చేసికొన్నారు ఎన్నికలు అయిపొయ్యాయి

ఎన్నికి ఫలితాలు ప్రకటించగానే పేరిగాడిపార్టీకి నూటికి 33 ఓట్లే వచ్చాయనీ, అందరికంటే ఎక్కువగా ఎర్రజెండా వాళ్ళకు ఓట్లువచ్చాయనీ తేలింది పేరిగాడిపార్టీలో హేమాహేమీలంతా డిపాజిట్లుకూడా తెచ్చుకోలేక పోయారు దాంతో పేరిగాడిగుండె జేజారయింది దిగాలుపడ్డాడు

తన రాజరికం పోతుందని అనుకున్నాడు పెదబాబుకు చినబాబుకు కబుర్లు పంపాడు వాళ్ళు పేరిగాణ్ణి ఓదార్చారు పెదబాబు చినబాబు ఎన్నికల్లో గల్చారు వాళ్ళ పార్టీలకు మెజారిటీవచ్చింది వాళ్లు నాకు సాయపడకపోతారా అనుకుని పేరిగాడు తెప్పరిల్లాడు సముదాయించుకున్నాడు

ఎన్నికలయినకాడినుండి పేరిగాడు తన రాజ్యంలో వుంటంలేదు చినబాబుగారి రాజ్యంలో మకాంపెట్టాడు ప్రజల ముఖం చూట్టమే మానేశాడు

చిన బాబుని ప్రాధేయపడ్డాడు తనకు వచ్చిన అపాయం తొలగించమన్నాడు చిన్నబాబు పెద్ద తిరుగూరి గుంటరక్కి అని అతనికు పేరు కూడావుంది చిన్నబాబు దీర్ఘంగా ఆలోచించాడు

పేరిగాడి ఆగడాలకు బాగా విసిగిపోయాడు అనుకున్నాడు సరే తిమ్మిరూ, ఒక పని చెయ్యాలన్నాడు దేనికైనా సరే నా రాజరికం మాత్రం నిలుపు అని పేరిగాడన్నాడు పెద్ద చెప్పినట్లల్లా నువ్వు చెయ్యాలి అని చిన బాబు అన్నాడు ముమ్మాటికి చేస్తానన్నాడు పేరిగాడు

నువ్వో కంట్రాక్టు రాయాలన్నాడు చినబాబు నీ యిష్టంవచ్చింది రాసుకో నే సంతకం పెడతానన్నాడు పేరిగాడు

చినబాబు కంట్రాక్టు వ్రాయించాడు అందులో రెండు మరతులు పెట్టాడు ఒకటి పేరిగాడి రాజ్యం తనరాజ్యంలో కలిపివేయటం 99 ఏండ్లవరకు విడదీయమని అడగకుండా వుండటం రెండోది పేరిగాడి రాజ్యంలో నదిలో నీటిని చినబాబు రాజ్యంలోకి తరలించుకుపోవటానికి పేరిగాడు అంగీకరించటం

తీరా కంట్రాక్టుమీద సంతకం పెట్టాల్సినప్పటికి పేరిగాడు కొంచెం తటపటాయించి గుటకలు మింగాడు కాని తనఎదుటవున్న మహాప్రమాదాన్ని భయంకరంగా చిత్రించుకొని, ఈగండం గడిస్తే చాలు, వారా జరికం నిలిస్తేచాలు, తర్వాత సంగతి దేవుడెరుగు అని తాను గుక్కతిప్పుకొని కిక్కురు మనకుండా సంతకం పెట్టాడు

ఆ కంట్రాక్టు చేత్తో పట్టుకొని చినబాబు మహానందం పొందాడు

వెంటనే పేరిగాడి రాజ్యంలో దండోరాలు వేయించాడు పేరిగాడి రాజ్యం తనరాజ్యంలో కలిపేశాడని తాను, పేరిగాడు కలసి ఉమ్మడిగా రాజ్యం ఏలతామని ప్రకటించాడు

ఈసంగతి ప్రజలకు తెలిసి కోపోద్రిక్తులయిపోయారు పేరిగాడు దేశద్రోహి అని, అతని రాజరికం తీసివేస్తామని ప్రజలంతా కూడబలుక్కుంటున్నారు పేరిగాడంటే వాడి పార్టీవాళ్ళతో సహా సమస్త ప్రజలకు ఏవగింపు పుట్టుకొచ్చింది పేరిగాడికి పుట్టగతులు లేవన్నారు వాడిని చూస్తే నరికేస్తామన్నంత కోపం ప్రజల్లో పుట్టుకొస్తోంది. వీడి రాజరికం వీడు పాడుగాను, రాజ్యానికి యింత ద్రోహం చేస్తాడాఅన్నారు కోపాగ్ని వెలిగక్కుతున్నారు ప్రజలు

కంట్రాక్టుప్రకారం చినబాబు పేరిగాడిరాజ్యంలోని నదిలో నుంచి నీరు తన రాజ్యంలోకి మళ్ళించుకుపోవటానికి కాలవ త్రవ్వించటం మొదలు పెట్టాడు ఈ సంగతి తెలిసి ప్రజలకు ఎక్కడలేని కోపం వచ్చింది ఏం చెయ్యాలి అంటే, ఏం చెయ్యాలి అని ప్రజలంతా తొక్కుకు చస్తున్నారు ఎర్రజండా పార్టీవాళ్ళు [illegible] త్రవ్వకుండా ఆపుతామన్నారు తెల్లజండావాళ్ళు మనం దౌర్జన్యం చేయకూడదంటున్నారు ఎందుకంటే పెదబాబు సైన్యం ఏ నిమిషంలోనైనా దిగుతుంది అంటున్నారు ఆందోళన చేద్దాం అని ఆర్భాటం చేస్తుండారు పేరిగాడి పార్టీలోకూడా పేరిగాడిపని అంతాచూచి ఏంచెయ్యాలో అనుకుంటున్నారు పేరిగాడి కంట్రాక్టే అమలుజరిగితే మనకు అంత్యకాలం వచ్చిందన్నమాటే అని లోలోపల కుములుతున్నారు అందులో ఒకాయన పేరిగాడి దగ్గరవాడే నేను సత్యాగ్రహం చేస్తాను, ఉపవాసం చేస్తాను అంటూ ఒక క్రతువు మొదలుపెట్టాడు.

నువ్వుగాదు, నీతాత దిగివచ్చి ఒకటిగాదు వంద ఉపవాసాలు చేసినా, మీరంతా చచ్చినా, పేరిగాడు రాసిన కంట్రాక్టు చెల్లాస్సిందే అని చినబాబు డబాయిస్తున్నాడు పెదబాబుకూడా పేరిగాడు రాసిన కంట్రాక్టు చెల్లాస్సిందే అని అన్నాడని ఖచ్చితంగా తెలుస్తోంది

పేరిగాడి రాజ్యంలో తుకతుక ఉడికిపోతూంది ప్రజల కోపతాపాలకు హద్దులు లేకుండా పోతోంది కాని పేరిగాడు చినబాబయిల్లు వదలి రాడయ్యే ప్రజలకు ముఖం చూపించడయ